




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :71 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ శనివారం13 డిసెంబర్ 2025


## ఇండిగోకు మరో షాక్..

### రూ.58 కోట్ల జరిమానా

-ఇండిగోకు రూ.58.75 కోట్ల జీఎస్టీ జరిమానా
-వందల విమానాలు రద్దు కావడంతో ప్రయాణికుల తీవ్ర ఇబ్బందులు
-నిర్లక్ష్యం వహించిన నలుగురు ఫ్లైట్ ఇన్‌స్పెక్టర్లను తొలగించిన డీజీసీఏ



2

## మోదీ తీరు పచ్చకామెర్ల సామెతలా ఉంది: వైఎస్ షర్మిల

-ఏపీలో కూటమి పాలన భేషుగ్గా ఉందన్న ప్రధాని మోదీ

-ప్రజల కష్టాలు కనిపించడం లేదా అంటూ షర్మిల ఫైర్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై, ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఏపీలో కూటమి పాలన బాగుందని ప్రధాని చెప్పడం చూస్తుంటే, పచ్చకామెర్లు సోకిన వ్యక్తికి లోకమంతా పచ్చగా కనిపించినట్లుందని ఆమె ఎద్దేవా చేశారు.



2

## చిన్నస్వామి స్టేడియంలో క్రికెట్ మ్యాచ్‌లకు గ్రీన్ సిగ్నల్

-భద్రతా చర్యలతో నిర్వహణకు కర్ణాటక ప్రభుత్వం అనుమతి

-దుర్ఘటన తర్వాత నిలిచిపోయిన మ్యాచ్‌ల పునరుద్ధరణ

-డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కీలక ప్రకటన

-హోంమంత్రి ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లపై సమీక్ష



2

## ఇకపై టికెట్ రేట్లు పెంచం..

నిర్మాతలు, దర్శకులు మా వద్దకు రావొద్దు: మంత్రి కోమటిరెడ్డి

-టాలీవుడ్‌కు మంత్రి కోమటిరెడ్డి హెచ్చరిక

పేదలపై భారం మోపలేమన్న మంత్రి

సామాన్య కుటుంబం సినిమాకు వెళ్లాలంటే

ధరలు అందుబాటులో ఉండాలని వ్యాఖ్య



2



2

మొత్తం రూ. 282 కోట్లకు పైగా పెట్టుబడులు

దాదాపు 4,300 మందికి కొత్తగా ఉద్యోగ అవకాశాలు

టెక్ తమ్మిన, నాన్ రెల్, ఏసీఎన్, ఇమాజిన్నోవేట్ సంస్థల రాక

## విశాఖలో నాలుగు కొత్త

# ఐటీ కంపెనీల ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్‌కు ఐటీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా విశాఖపట్నంలో ఒకేరోజు నాలుగు ప్రముఖ ఐటీ సంస్థల ఏర్పాటుకు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ కంపెనీల ద్వారా నగరంలోకి రూ. 282.60 కోట్ల పెట్టుబడులు రానుండగా, సుమారు 4,300 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. మంత్రి లోకేశ్ భూమిపూజ చేసిన సంస్థల వివరాలు ఇలా ఉన్నాయి. భీమిలి సమీపంలోని కాపులుప్పాడలో ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ సంస్థ రూ.140 కోట్ల పెట్టుబడితో తన క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుండగా, దీని ద్వారా అత్యధికంగా 2,600 మందికి ఉద్యోగాలు రానున్నాయి. మధురవాడ ఐటీ హిల్-2లో టెక్ తమ్మిన సంస్థ రూ. 62 కోట్లతో ఏర్పాటు చేస్తున్న యూనిట్ ద్వారా 500 మందికి, నాన్ రెల్ టెక్నాలజీస్ సంస్థ రూ. 50.60 కోట్ల పెట్టుబడితో 567 మందికి ఉపాధి కల్పించనున్నాయి. ఇదే ప్రాంతంలో ఏసీఎన్ ఇన్ఫోటెక్ సంస్థ రూ. 30 కోట్ల పెట్టుబడితో మరో 600 మందికి ఉద్యోగాలు కల్పించనుంది. ఈ సంస్థ 12 నెలల్లో తన కార్యకలాపాలను ప్రారంభించనుంది. ఈ శంకుస్థాపన కార్యక్రమాల్లో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఆయా కంపెనీల సీఈవోలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## 2027 జనాభా లెక్కలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్...

-2027 జనాభా లెక్కల నిర్వహణకు కేంద్ర కేబినెట్ ఆమోదం
-రూ.11,718 కోట్ల బడ్జెట్‌తో రెండు దశల్లో చేపట్టనున్న ప్రక్రియ
-దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో గణన
-జనాభా గణనతో పాటు కులాల వారీగా వివరాల సేకరణకు నిర్ణయం
-ప్రజలు స్వయంగా వివరాలు నమోదు చేసుకునేందుకు సెల్ఫ్-ఎన్యూమరేషన్ అవకాశం



2

## మరోసారి ఢిల్లీ పర్యటనకు చంద్రబాబు

-ఈ నెల 18, 19 తేదీల్లో ఢిల్లీకి వెళ్లనున్న సీఎం చంద్రబాబు

-రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ అంశాలపై చర్చించనున్న సీఎం

-కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులతో వరుస సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి ఢిల్లీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 18, 19 తేదీల్లో ఆయన హస్తినలో పర్యటించి, రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర ప్రభుత్వ పెద్దలతో చర్చలు జరపనున్నారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా సాగే ఈ పర్యటనకు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది.



2

## వరల్డ్ కప్ గెలిచిన భారత అంధుల మహిళల జట్టుకు పవన్ కల్యాణ్ ఘనసత్కారం

-ప్రపంచ కప్ గెలిచిన అంధుల జట్టుతో పవన్ భేటీ

-ఒక్కో క్రీడాకారిణికి రూ.5 లక్షల చెక్ అందజేత

-క్రికెటర్ల సౌకర్యాలపై సీఎంలకు లేఖ రాస్తానని హామీ

-కెప్టెన్ దీపిక గ్రామ సమస్యపై అధికారులకు తక్షణ ఆదేశాలు

ప్రపంచ కప్ గెలిచి దేశ కీర్తిని చాటిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టును ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందించారు. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో జట్టు సభ్యులు, శిక్షకులు, సహాయక సిబ్బందితో ఆయన భేటీ అయ్యారు.



2

# 2027 జనాభా లెక్కలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్...

దేశవ్యాప్తంగా నిర్వహించే అతిపెద్ద పరిపాలనాపరమైన ప్రక్రియ, జనాభా లెక్కలు-2027కు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో చేపట్టనున్న ఈ బృహత్ కార్యక్రమానికి రూ.11,718.24 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ ఆమోదముద్ర వేశారు. ఈ జనగణనలో జనాభాతో పాటు కులాల వారీగా వివరాలను కూడా సేకరించనుండటం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ భారీ ప్రక్రియను రెండు దశల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మొదటి దశలో భాగంగా 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో 'ఇళ్ల జాబితా, గృహ గణన' (%ఎశీబంవశ్రీఱర్‌అఅస్త్ర ఖఅఎ ఎశీబంఱఅస్త్ర జవఅంబం%) చేపడతారు. ఇక రెండో దశలో అసలైన 'జనాభా లెక్కింపు' (%ూశీజూబశ్రీ్‌ఱశీఅ జుఅబవవతీ్‌ఱశీఅ%) కార్యక్రమాన్ని 2027 ఫిబ్రవరిలో నిర్వహిస్తారు. అయితే, లడఖ్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని మంచుతో కప్పబడిన ప్రాంతాల్లో మాత్రం జనాభా లెక్కింపును 2026 సెప్టెంబర్‌లోనే పూర్తి చేస్తారు. దేశవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో సుమారు 30 లక్షల మంది ఫీల్డ్ సిబ్బంది పాల్గొననున్నారు.

**తొలి డిజిటల్ సెన్సస్... అనేక కొత్త ఫీచర్లు**

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఇది 8వ జనాభా గణన కాగా, మొత్తంగా 16వది. ఈసారి దీనిని పూర్తిస్థాయిలో సాంకేతికతను జోడించి డిజిటల్ రూపంలో నిర్వహిస్తున్నారు. డేటా సేకరణ కోసం ప్రత్యేకంగా మొబైల్ అప్లికేషన్‌ను (ఆండ్రాయిడ్, ఐఓఎస్ వెర్షన్లలో) వినియోగిస్తారు. మొత్తం ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు 'సెన్సస్ మేనేజ్‌మెంట్ %డ% మానిటరింగ్ సిస్టమ్ (%జవీమీ%)' పేరుతో ఒక ప్రత్యేక పోర్టల్‌ను అభివృద్ధి చేశారు. దీని ద్వారా క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనిని రియల్ టైంలో సమీక్షించే వీలుంటుంది.

ఈసారి ప్రజలకు 'సెల్ఫ్-ఎన్యూమరేషన్' పేరుతో స్వయంగా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశాన్ని కూడా కల్పిస్తున్నారు. దీంతో పాటు, అత్యంత ముఖ్యమైన అంశం కులగణన. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ 2025 ఏప్రిల్ 30న తీసుకున్న నిర్ణయం మేరకు, ఈ జనాభా గణనలో కులాల వారీగా వివరాలను కూడా ఎలక్ట్రానిక్ పద్ధతిలో సేకరిస్తారు. రెండో దశలో జనాభా లెక్కింపుతో పాటే ఈ ప్రక్రియ జరగనుంది.

**అమలు, ప్రయోజనాలు**

ఎప్పటిలాగే, ప్రభుత్వ ఉపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన ఇతర సిబ్బంది ఎన్యూమరేటర్లుగా వ్యవహరిస్తారు. తమ సాధారణ విధులతో పాటు అదనంగా ఈ పని చేస్తున్నందున వారికి ప్రత్యేక గౌరవ వేతనం చెల్లిస్తారు. ఈ డిజిటల్ ప్రక్రియ వల్ల డేటా నాణ్యత పెరగడమే కాకుండా, ఫలితాలు అత్యంత వేగంగా అందుబాటులోకి వస్తాయి. 'సెన్సస్-యాజ్-ఎ-సర్వీస్ (%ఙఋఋ%)' విధానంలో ప్రభుత్వ మంత్రిత్వ శాఖలకు అవసరమైన డేటాను సులభంగా, వేగంగా, యంత్రాలు చదవగలిగే ఫార్మాట్‌లో అందిస్తారు. ఇది విధాన రూపకల్పనకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

ఈ బృహత్ కార్యక్రమం ద్వారా గణనీయమైన ఉపాధి అవకాశాలు కూడా లభించనున్నాయి. వివిధ సాంకేతిక పనుల కోసం స్థానిక స్థాయిలో సుమారు 18,600 మందిని 550 రోజుల పాటు నియమించుకోనున్నారు. దీని ద్వారా దాదాపు 1.02 కోట్ల పనిదినాల ఉపాధి లభిస్తుందని అంచనా. ఈ డిజిటల్ ప్రక్రియలో పాల్గొనడం వల్ల సిబ్బందికి సాంకేతిక నైపుణ్యాలు కూడా పెరుగుతాయి. గ్రామ, వార్డు స్థాయి వరకు సూక్ష్మస్థాయిలో డేటాను అందుబాటులో ఉంచడం ఈ సెన్సస్ ముఖ్య ఉద్దేశం



## జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ.

కావలి : ఆర్సీ ఇంచార్జ్) డిసెంబర్ 12

కావలి రూరల్ మండల పరిధిలోని సర్వాయిపాలెం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను శుక్రవారం మండల విద్య శాఖ అధికారి బండి గోవిందయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థుల 100 రోజుల కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు వందరోజుల కార్యక్రమాన్ని చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులు బాగా చదివి 100% ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ఈ పాఠశాలలో గత సంవత్సరములో 19 మంది విద్యార్థులు 500 మార్కులు పైన సాధించారని అలాగే అందులో 592 మార్కులు సాధించి నెల్లూరు జిల్లాలో రెండో స్థానంలో ఈ పాఠశాల నిలిచిందని అన్నారు. అలాగే ఈ సంవత్సరం కూడా విద్యార్థులు బాగా చదివి అంతకంటే మెరుగైన ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా ఎంఈఓ విద్యార్థులకు సూచించారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలి.

### - లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండ రెడ్డి.

కావలి :డె-(ఆర్సీ ఇంచార్జ్ )డిసెంబర్ 12



నేడు జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలని కక్షిదారులకు లోకఅదాలత్ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి తెలిపారు. కోర్టుకు రాని కేసులు పెండింగ్ కేసులు ఖర్చు కాలయాపన లేని అప్పీల్ లేని అంతిమ తీర్పులను లోక్ అదాలత్ లో ఇవ్వటం జరుగుతుందని అన్నారు. అలాగే కావలి న్యాయస్థానాల న్యాయమూర్తుల ఆధ్వర్యంలో శనివారం కావలి లో జరుగు మెగా లోక్ అదాలత్ లో కక్షిదారులకు సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. లోక్ అదాలత్ లో నిరుపేదలకు, %ాజ,ా% లకు ఉచిత న్యాయ సహాయము న్యాయ సలహాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ మెగా జాతీయ లోక ఆధాలత్ లో కొండాపురం, జలదంకి, కలిగిరి, కావలి, బోగోలు, మండలాల నుండి కక్షిదారులు సత్వర న్యాయం కొరకు ఈ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకొని ప్రశాంతంగా జీవించాలని కోరారు

## ప్రమాదంలో నియోజకవర్గవాసులు మృతి చెందడం చాలా బాధాకరం

పలమనేరు,పెన్



అల్లూరి జిల్లా, మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో ప్రమాదం చాలా బాధాకరం 9మంది ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసుల మృతి పట్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ శుక్రవారం విచారం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..అల్లూరి జిల్లా,మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 9మంది మృతి చెందటం శోచనీయం. మృతి చెందిన వారిలో ఇద్దరూ పలమనేరు నియోజకవర్గానికి చెందిన వారవ్వడం నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ దుర్ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానన్నారు. అదేవిధంగా ప్రమాదంలో గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానన్నారు.

## మరోసారి ఢిల్లీ పర్యటనకు చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి ఢిల్లీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 18, 19 తేదీల్లో ఆయన హస్తినలో పర్యటించి, రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర ప్రభుత్వ పెద్దలతో చర్చలు జరపనున్నారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా సాగే ఈ పర్యటనకు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. షెడ్యూల్ ప్రకారం, డిసెంబర్ 18వ తేదీ సాయంత్రం 6 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడ నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళతారు. అదే రోజు రాత్రి కేంద్రంలోని కొందరు కీలక నేతలు, ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక 19వ తేదీన రోజంతా ఆయన ఢిల్లీలోనే ఉంటారు. పార్లమెంట్ హౌస్‌లో పలువురు కేంద్ర మంత్రులతో వరుస భేటీలు జరపనున్నారు. ఈ సమావేశాల్లో ప్రధానంగా రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతులపై దృష్టి సారించనున్నారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి అందాల్సిన సహాయం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టత కోరనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన ద్వారా పలు పెండింగ్ అంశాలు కొలిక్కి వస్తాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

## డిగ్రీ 4వ సెమిస్టర్ ఫలితాల్లో మదర్ థెరిసా విద్యార్థుల ప్రభంజనం






పలమనేరు

ఎస్వీ యూనివర్సిటీ గురువారం విడుదల చేసిన డిగ్రీ,4వ సెమిస్టర్ ఫలితాల్లో గంగవరం మండలంలోని మదర్ థెరిసా కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇందులో బిసిఎ నందు శ్రావ్య 9.48, కరిష్మా కౌసర్ 9.45, రేషమ్ ఆఫ్రోజ్ 9.37, చేతన్ 9.42, చందన 9.14,మౌనిక 9.12,బికామ్ నందు చందన 9.41,తేజశ్రీ 9.40,రాజేశ్ 9.41, బీబీఏ నందు తస్లీమ్ 9.38,శశికళ 9.24, పూజ 9.23,బిఎస్సీ నందు దివ్య 9.05, నవీన్ 9.02, జి.ఎస్.జి.పి.ఏ సాదించి కళాశాల స్థాయిలో టాపర్లుగా నిలిచారు. మొత్తం సెమిస్టర్లలో 387,డిష్టిన్షన్లు 62 ప్రథమ శ్రేణి నందు ఉత్తీర్ణులైనారని కళాశాల ప్రిన్సిపాల్ మధుసూధన రావు తెలిపారు. ఈ విజయానికి కారకులైన విద్యార్థినీ విద్యార్థులను మరియు ఆధ్యాపకులను కరెస్పాండెంట్ రవీంద్ర బాబు,చైర్మన్ సునీల్ మరియు అకడమిక్ డైరెక్టర్ రాజేంద్రరెడ్డి అభినందించారు.





## చిన్నస్వామి స్టేడియంలో క్రికెట్ మ్యాచ్‌లకు గ్రీన్ సిగ్నల్

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణకు కర్ణాటక ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకున్న తర్వాతే మ్యాచ్‌లకు అనుమతి ఇస్తున్నట్లు డిప్యూటీ సీఎం, బెంగళూరు అభివృద్ధి శాఖ మంత్రి డీకే శివకుమార్ శుక్రవారం ప్రకటించారు. బెలగావిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు."బెంగళూరు నగరం ప్రతిష్ఠను కాపాడటానికే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తాం" అని శివకుమార్ తెలిపారు. భద్రతా ఏర్పాట్లను హోంమంత్రి జి. పరమేశ్వర పర్యవేక్షిస్తారని, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (%ఖూజూా%) అధ్యక్షుడు వెంకటేశ్ ప్రసాద్, పోలీసు అధికారులతో చర్చించి తుది ప్రణాళికను సిద్ధం చేస్తారని వివరించారు. నిన్న రాత్రి జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. జూన్ 4న జరిగిన ఓ విజయోత్సవ వేడుక సందర్భంగా స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగి 11 మంది అభిమానులు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటన తర్వాత చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌ల నిర్వహణను నిలిపివేశారు. ఇటీవల కేఎస్‌సీఏ అధ్యక్షుడిగా ఎన్నికైన భారత మాజీ పేసర్ వెంకటేశ్ ప్రసాద్, ఇతర ఆఫీస్ బేరర్లు.. సీఎం, డిప్యూటీ సీఎంను కలిసి మ్యాచ్‌ల పునరుద్ధరణకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వారి అభ్యర్థన మేరకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. తాజా నిర్ణయంతో 2026 ఐపీఎల్ సహా అన్ని మ్యాచ్‌లు ఇకపై ఇక్కడే జరగనున్నాయి.

## మోదీ తీరు పచ్చకామెర్ల సామెతలా ఉంది:

రాష్ట్రంలో రైతులు, విద్యార్థులు, రోగులు పడుతున్న కష్టాలు ప్రధాని మోదీకి కనిపించడం లేదా అని ఆమె ప్రశ్నించారు. ఈ మేరకు షర్మిల ఒక ప్రకటన విడుదల చేశారు. "గిట్టుబాటు ధర లేక రైతులు పంటలను తగలబెడుతున్నా, తుపానులతో సర్వం కోల్పోయినా ప్రభుత్వం ఆదుకోలేని నిర్లక్ష్యం ప్రధానికి కనిపించదు. వెల్ఫేర్ హాస్టళ్లలో విద్యార్థుల మరణాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక వారి కష్టాలు, ఆరోగ్యశ్రీ నిలిచిపోవడంతో రోగుల వేదన ఆయన దృష్టికి రావడం లేదు" అని ఆమె పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని, హామీల అమలులో కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల హక్కులను, విభజన హామీలను కూటమి పార్టీలు ప్రధాని కాళ్ల దగ్గర తాకట్టు పెట్టాయని షర్మిల దుయ్యబట్టారు. "వాళ్లు తల ఊపమంటే ఊపే గొర్రెల్లా మారారు కాబట్టే, మోదీకి కూటమి పాలన భేష్ అనిపిస్తోంది. ప్రధాని హోదాలో ఉండి అబద్ధాలు ప్రచారం చేసినంత మాత్రాన నిజాలు దాగవు" అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వానిది అసమర్థ పాలన అని, ఆర్భాటాలు తప్ప ఆచరణలో హామీల అమలు శూన్యమని షర్మిల విమర్శించారు. రాష్ట్రంపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే, విభజన హామీలు అమలు చేసి, ప్రత్యేక హోదా ఇవ్వాలని, అమరావతి నిర్మాణానికి నిధులు కేటాయించాలని షర్మిల డిమాండ్ చేశారు.

## ఇండిగోకు మరో షాక్..

ప్రముఖ బడ్జెట్ విమానయాన సంస్థ ఇండిగో తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. కొద్ది రోజులుగా వందల కొద్దీ విమానాలను రద్దు చేస్తూ ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ సంస్థపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇదే సమయంలో కంపెనీకి రూ.58.75 కోట్ల జీఎస్టీ జరిమానా విధిస్తూ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఇండిగో మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ ఈ విషయాన్ని స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. 2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఢిల్లీ సౌత్ కమిషనరేట్‌కు చెందిన సీజీఎస్టీ అదనపు కమిషనర్ కార్యాలయం నుంచి నిన్న ఈ ఆర్డర్ అందినట్లు తెలిపింది. మరోవైపు ఇండిగోలో నెలకొన్న గందరగోళంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కఠిన చర్యలకు ఉపక్రమించింది. ఇండిగో భద్రత, కార్యాచరణ ప్రమాణాలను పర్యవేక్షించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన నలుగురు ఫ్లైట్ ఇన్‌స్పెక్టర్లను విధుల నుంచి తొలగించింది. అటు పరిస్థితిని చక్కదిద్దేందుకు డీజీసీఏ రంగంలోకి దిగింది. ఇండిగో కార్యకలాపాలను నిశితంగా పరిశీలించేందుకు రెండు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను గురుగ్రామ్‌లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసింది. ఈ బృందాలు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు డీజీసీఏకు నివేదిక సమర్పిస్తాయి. ఒక బృందం విమానాల సంఖ్య, పైలట్ల లభ్యత, సిబ్బంది పనిగంటలు, శిక్షణ షెడ్యూళ్లు వంటి కార్యాచరణ అంశాలను పరిశీలిస్తుండగా, మరో బృందం ప్రయాణికులపై ప్రభావం, రిఫండ్‌ల స్థితి, సామాను తిరిగి ఇవ్వడం వంటి అంశాలపై దృష్టి సారిస్తుంది.

## ఇకపై టికెట్ రేట్లు పెంచం

తెలంగాణలో ఇకపై ఏ సినిమా టికెట్ ధరలు పెంచే ప్రసక్తే లేదని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన ప్రకటన చేశారు. 'అఖండ-2' సినిమా టికెట్ల పెంపు వివాదం నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. భవిష్యత్తులో టికెట్ రేట్లు పెంచాలని కోరుతూ నిర్మాతలు, దర్శకులు ఎవరూ తన వద్దకు రావొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. తమది పేదల కోసం పనిచేసే ఇందిరమ్మ ప్రభుత్వమని, సామాన్యుడికి అందుబాటులో ఉండేలా నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. "హీరోలకు వందల కోట్ల రూపాయల రెమ్యునరేషన్లు ఇచ్చి, ఆ భారాన్ని పేదలపై మోపడం సరికాదు. టికెట్ ధరలు పెంచాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవడాన్ని అంగీకరించం" అని కోమటిరెడ్డి అన్నారు. సామాన్య కుటుంబం థియేటర్‌కు వెళ్లి సినిమా చూడాలంటే ధరలు అందుబాటులో ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈసారి 'అఖండ-2' విషయంలో పొరపాటు జరిగిందని, భవిష్యత్తులో ఇది పునరావృతం కాదని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం. అంతకుముందు, నందమూరి బాలకృష్ణ నటిస్తున్న 'అఖండ-2' సినిమా టికెట్ రేట్ల పెంపు, ప్రత్యేక షోలకు అనుమతిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు సింగిల్ బెంచ్ రద్దు చేసింది. అయితే, ఈ తీర్పును సవాలు చేయగా, డివిజనల్ బెంచ్ నేడు సింగిల్ బెంచ్ ఉత్తర్వులను కొట్టివేసింది. దీంతో 'అఖండ-2' సినిమాకు పెంచిన టికెట్ ధరలు రాష్ట్రవ్యాప్తంగా యథావిధిగా అమల్లో ఉండనున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలోనే మంత్రి కోమటిరెడ్డి భవిష్యత్ విధానంపై స్పష్టత ఇచ్చారు.

## వరల్డ్ కప్ గెలిచిన భారత అంధుల మహిళల జట్టుకు పవన్ కల్యాణ్ ఘనసత్కారం

ఈ సందర్భంగా క్రీడాకారిణుల ప్రతిభను కొనియాడుతూ, వారిని ఘనంగా సత్కరించారు. విశ్వవిజేతలుగా నిలిచిన క్రీడాకారిణులకు అభినందనలు తెలిపిన పవన్ కల్యాణ్, ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ప్రతి క్రీడాకారిణికి పట్టుచీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీ వంటి బహుమతులు అందించి గౌరవించారు. అంధ క్రికెటర్లు సాధించిన ఈ విజయం దేశానికే గర్వకారణమని ప్రశంసించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరుతూ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు స్వయంగా విజ్ఞప్తి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని, క్రీడాకారిణులు తెలిపిన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతానని తెలిపారు. ఈ జట్టుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దీపిక కెప్టెన్‌గా ఉండటం, మరో క్రీడాకారిణి పాంగి కరుణకుమారి కూడా జట్టులో ఉండటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన కెప్టెన్ దీపిక తన గ్రామమైన తంబలహట్టి తండాకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరగా, వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కరుణకుమారి విజ్ఞప్తులపై కూడా తక్షణమే స్పందించాలని సూచించారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

రామకుప్పం. అక్షరవిజేత :-
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తద్వారాత్వరలో జరగనున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నట్లు రామకుప్పం రామకుప్పం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎన్ వెంకట రమణ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గత రెండు రోజుల నుండి రాష్ట్ర రాజధాని అమరావతిలోని మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న మండల పార్టీ అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శిల శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొన్నట్లు, ఈ సందర్భంగా భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి స్థానిక సంస్థలు ఎన్నికల్లో చేపట్టవలసిన కార్యాచరణ మరియు ప్రభుత్వ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు, కుప్పం ప్రాంత అభివృద్ధి వంటిఅంశాలపై పార్టీ ప్రముఖులు మరియు కేంద్ర కార్యాలయ సిబ్బంది శిక్షణ ఇచ్చారన్నారు, ఈ కార్యక్రమంలో భాగంగావారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో కనివిని ఎరగని రీతిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటుస్థానిక నిరుద్యోగ యువత కోసం మహిళల కోసం పరిశ్రమలు స్థాపించడం విమానాశ్రయ ఏర్పాటు కోసం చర్యలు చేపట్టడం ప్రభుత్వ సంక్షేమ



కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి అదే విధంగా చూడాలని తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో రామకుప్పం, శాంతిపురం మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వెంకటరమణ, నందిగం ఉదయ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు కామరాజనాయక్ ,మంజునాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా కానిస్టేబుల్ సెలెక్ట్ అయిన వారిని సన్మానించిన అరకు సీఐ ఎల్ హిమగిరి, ఎస్సై జి గోపాల్ రావు.

అక్షర విజేత అరకులోయ.
అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం మండల కేంద్రం పరిధిలోని అరకు వేలి నుండి పన్నెండు మంది డుంబ్రిగూడ ఎనిమిది మంది, అనంతగిరి నాలుగు మంది మొత్తం ఇరవై నాలుగు మంది, నూతనంగా పోలీస్ కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయిన వారిని శుక్రవారం అరకు వ్యాలీ
సర్కిల్ ఆఫీస్ లో సర్కిల్ సీఐ ఎల్ హిమగిరి, ఎస్ఐ జి గోపాల్ రావు. వారిని అభినందలు తెలియజేస్తూ సాల్వతో సన్మానించారు. ఈ సందర్భంగా
సిఐ, ఎస్ఐ, మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో ఉన్న యువతి యువకులు వీళ్ళని చూసి ఆదర్శనగా తీసుకొని ముందుకు రావాలని, చెడు మార్గాలకు దూరంగా ఉంటూ ప్రభుత్వం నుండి అనేక ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయి కావున వాటిని సద్వినియోగం చేసుకొని మంచి మార్గంలో ముందుకు వచ్చి వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయిన కుటుంబ సభ్యులు హాజరయ్యారు, అరకు వేలి సిహెచ్



స్కూల్ హెడ్మాస్టర్ శ్రీ తాంగుల మోహన్ రావు , రామారావు, హాజరయ్యారు.

# అరకులోయలో చలి ఉగ్రరూపం...

**అల్లాడుతున్న చిన్నారులు వృద్ధులు. సకాలంలో పనులకు వెళ్ళలేకపోతున్న కార్మికులు.**



అక్షర విజేత అరకులోయ.
అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ పర్యాటక కేంద్రంలో గత రెండు రోజులుగా చలి ప్రభావం తీవ్రంగా ఉంది.ఇటీవల కాలం వరకు అంతంత మాత్రంగా చలి ప్రభావం ఉన్నప్పటికీ గత మూడు నాలుగు రోజులుగా చలి ఉగ్రరూపం దాల్చడంతో స్థానిక ప్రజలు తల్లడిల్లుతూ అల్లాడిపోతున్నారు.ముఖ్యంగా వృద్ధులు,చిన్నారులు చలిదాటికి తట్టుకోలేక సతమతమవుతున్నారు.ఇటీవల వరకు 10,9 కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదైన అరకులోయలో గత రెండు రోజులుగా 5 డిగ్రీలు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.దీంతో విద్యార్థులు సకాలంలో పాఠశాలలకు వెళ్లలేక,కార్మికులు సమయానికి పనులకు వెళ్లక స్థానికులు తమ కార్యకలాపాలను సకాలంలో కొనసాగించుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇది ఇలా ఉండగా ఉదయం10 గంటల వరకు మంచు దుప్పటి వీడకపోవడంతో పట్టపగలే వాహన చోదకులు ఫ్లడ్ లైట్లు వేసుకొని ప్రయాణం సాగించవలసిన పరిస్థితులు అరకులోయ ప్రాంతంలో నెలకొన్నాయి.వనికించ చలికి ఉపశమనం పొందడం కోసం స్థానికులు ఆయ వీధులలో చలిమంటలు వేసుకుంటుండగా పర్యాటకులు సైతం తాము బస చేసే అతిధి గృహాల ఎదుట భోగి మంటలవలె చలి మంటలు వేసుకుంటూ ఉపశమనం



పొందుతున్నారు.ఇది ఇలా ఉండగా విజృంభించే చలికి అరకులోయలో ఉన్ని దుస్తులకు బాగా గిరాకీ పెరిగింది.అరకులో సందర్శనకు వచ్చే పర్యాటకులు చలి తీవ్రత తట్టుకోలేక స్థానికులు ఉన్ని దుస్తులు దుకాణాల వద్దకు వెళ్లి కొనుగోలు చేస్తుండడంతో ఆయ దుకాణాలు కిటకిటలాడుతూ కనిపిస్తున్నాయి.

# గణపవరం బైపాస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం:

**ఐదుగురు యువకుల మృతికి కారణమైన ఐదుగురు అరెస్ట్**

**-లారీని బలవంతంగా ఆపి డబ్బులు దోచుకునే ప్రయత్నంలో విషాదం %-% పల్నాడు జిల్లా ఎస్పీ అభినందన**

చిలకలూరిపేట, గణపవరం అక్షర విజేత
చిలకలూరిపేట నాదెండ్ల మండలం గణపవరం గ్రామం పరిధిలోని ఎన్.హెచ్ ఎన్హెచ్16 బైపాస్ రోడ్డులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు యువకులు మృతి చెందడానికి, ఒకరు గాయపడడానికి కారణమైన ఐదుగురు ముద్దాయిలను నరసరావుపేట డి.ఎస్.పి. ఎం. హనుమంత రావు సాంకేతిక పరిజ్ఞానం సాయంతో చాకచక్యంగా గుర్తించి అరెస్టు చేశారు.

సంఘటన వివరాలు

ఈ విషాదకర సంఘటన డిసెంబర్ 4, 2025వ తేదీ రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో జరిగింది. బోయపాలెం నుండి వస్తున్న ముద్దాయిలు (1. మదమంచి వెంకట అనుజ్ఞ నాయుడు అలియాస్ వెంకట్, 2. పుల్లంశెట్టి మహేష్, 3. బెల్లంకొండ గోపి, 4. షేక్ నది బాషా అలియాస్ బాషా, 5. నాలి వెంకట రావు) (టి ఎస్ 08 హెచ్ వై3158 నెంబరు గల) కారులో హైవేపై వెళ్లే వాహనాలను ఆపి, డ్రైవర్లను కొట్టి డబ్బులు దోచుకోవాలని దురుద్దేశంతో నిర్ణయించుకున్నారు.ముద్దాయిలు తమ కారుతో, మహేంద్ర ట్రాక్టర్ల లోడుతో ఒంగోలు వైపు వెళ్తున్న (ఎం.హెచ్40 డి సి 0889 నెంబరు గల) లారీని ఓవర్ టేక్ చేసి ఆపమని డ్రైవర్‌కు సైగ చేశారు. లారీ డ్రైవర్ ఎటువంటి సిగ్నల్స్ ఇవ్వకుండా ఒక్కసారిగా బ్రేకులు వేసి, లారీని రోడ్డుకు ఎడమ వైపునకు పోనిస్తున్న క్రమంలో, లారీ వెనుక వేగంగా వస్తున్న మృతులు ప్రయాణిస్తున్న (ఏ పి40 ఏబి 0688 నెంబరు గల) కారు లారీని బలంగా ఢీకొట్టింది.
ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురిలో నలుగురు (1. మేడగం రామ్ రెడ్డి, 2. మెరుగు వెంకట నాగ శ్రీకాంత్ రెడ్డి అలియాస్ పండు, 3. గౌడవర్తి యశ్వంతి సాయి అలియాస్ నాని, 4. శివరాత్రి మహేష్ బాబు) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన మిగిలిన ఇద్దరిని ఆసుపత్రికి తరలించగా, వారిలో వంగవల్లు వాసు చికిత్స పొందుతూ మరణించారు. మరొకరికి దెబ్బలు తగిలాయి.
ప్రమాదం అనంతరం ముద్దాయిలు, లారీ డ్రైవర్‌ను కూడా బెదిరించారు. ఈ సంఘటనపై నాదెండ్ల పోలీస్ స్టేషన్‌లో సి ఆర్ నెంబర్151/2025 యు/సెక్షన్ 106(1), 125(ఏ), 105, 125, 126(2) ఆర్/డబ్ల్యూ 3(5) బి ఎన్ ఎస్%ఆ% ఆఫ్ నాదెండ్ల పిఎస్ కింద కేసు నమోదు చేశారు.

దర్యాప్తు, అరెస్ట్

పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఆదేశాల మేరకు, నరసరావుపేట డీఎస్పీ ఎం. హనుమంత రావు ఆధ్వర్యంలో చిలకలూరిపేట రూరల్ సి.ఐ. బి. సుబ్బానాయుడు , సిబ్బందితో కలిసి దర్యాప్తు చేపట్టారు. ఎటువంటి ప్రత్యక్ష ఆధారాలు లేకపోయినా, సాంకేతిక పరిజ్ఞానం సాయంతో ముద్దాయిలను గుర్తించి, డిసెంబర్ 12, 2025వ తేదీన నాదెండ్ల పోలీస్ స్టేషన్ వద్ద అరెస్ట్ చేశారు. ముద్దాయిల వద్దనుండి వారు ఉపయోగించిన కారు (టి ఎస్08 హెచ్ వై 3158) మరియు వారి సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు కేసును చాకచక్యంగా ఛేదించిన డీఎస్పీ ఎం. హనుమంత రావు ని, కేసు దర్యాప్తులో సహకరించిన చిలకలూరిపేట రూరల్ సర్కిల్ సి.ఐ. బి. సుబ్బానాయుడు, నాదెండ్ల ఎస్.ఐ. జి. పుల్లారావు, చిలకలూరిపేట రూరల్ ఎస్.ఐ. జి. అనిల్ కుమార్, ఎడ్లపాడు ఎస్.ఐ. టి. శివ రామకృష్ణలను అభినందించారు



# జర్నలిస్టుల మీడియా అక్రిడేషన్ కార్డుల గడువు 5 నెలలు పెంపు

జర్నలిస్టుల ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డుల గడువును మరో 5 నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు 01.09.2025 నుండి 31.01.2026 వరకు గడువు పెంచింది. కొత్త అక్రిడిటేషన్ ప్రక్రియ పూర్తయ్యేంత వరకుఅక్రిడిటేషన్ లేకపోవడం వల్ల అధికారిక పనుల్లో అంతరాయం రాకుండా ప్రభుత్వం ఈ చర్యలు తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు

# అటల్‌జీ-మోడీజీ సుపరిపాలన యాత్ర

మంగళగిరి-అక్షరవిజేత:
అటల్‌జీ%-%మోడీజీ సుపరిపాలన యాత్ర నేపథ్యంలో శుక్రవారం మంగళగిరి పట్టణ బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. అనంతపురం నుంచి అమరావతి వరకు జరగుతున్న ఈ రాష్ట్రవ్యాప్త యాత్ర రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆధ్వర్యంలో జరుగుతుందని, రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్



విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు.అనంతపురం నుంచి ప్రారంభమైన సుపరిపాలన యాత్ర అమరావతిలో ముగుస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్పేయి విగ్రహాల ప్రతిష్ఠాపనకు ఈ యాత్ర దారితీస్తుందని పేర్కొన్నారు. దేశ ఆర్థిక%-%సామాజిక అభివృద్ధికి బాటలు వేసిన స్వర్ణ చతుర్భుజ జాతీయ రహదారి ప్రాజెక్టు అటల్‌జీ పరిపాలనా దూరదృష్టికి నిదర్శనం అని ఆయన గుర్తుచేశారు. అటల్‌జీ అందించిన నిష్పక్షపాత సుపరిపాలనకు నేటి తరంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వారసుడని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు, కోస్తాంధ్ర ఓబీసీ మోర్చా ఇంచార్జ్ తులిమిల్లి రామకృష్ణ, వీవర్స్ సెల్ కన్వీనర్ జగ్గారపు శ్రీనివాసరావు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు తుళ్ళిమిల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర ఓబీసీ మోర్చా మీడియా సెల్ కన్వీనర్ కోవెలకారు రాకేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు టంకశాల ఈశ్వర్ నాయుడు, పట్టణ ఉపాధ్యక్షులు బుద్ధంటి రవికిరణ్, తుమ్మ శ్యామ్, పట్టణ ప్రధాన కార్యదర్శి నుండి వీరబాబు, పట్టణ కార్యదర్శి పిల్లి నాగేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు జగ్గారపు ధనలక్ష్మి, జంజనం కార్తికేయన్, సీనియర్ నాయకులు కూరాకుల బాపయ్య, బొక్క నరసింహారావు, ఇసుకపల్లి శంకర్ నారాయణ, చౌహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# కబ్జాదారులు పై చర్యలు తీసుకోవాలి

**- గుర్ల ప్రాజెక్టు పోరాట కమిటీ సచివాలయంలో ఫిర్యాదు**

అక్షర విజేత మెంటాడ:
గుర్లగెడ్డ ప్రాజెక్టు మెయిన్ కట్ట కింద భూముల్లోని ఎడమ కాలువ కప్పి వేసిన ధనిక రైతు అప్పన్న రాజుపై తగు చర్యలు తీసుకోవాలని గుర్లగెడ్డ మినీ రిజర్వాయర్ పోరాట సమితి కమిటీ సభ్యులు శుక్రవారం అల్లూరి సీతారామ జిల్లా అనంతగిరి మండలం రొంపిల్లి



సచివాలయంలో ఫిర్యాదు చేశారు. రొంపిల్లి రెవిన్యూ పరిధిలో 25 సంవత్సరాల క్రితం ఆరు కోట్ల రూపాయల తో నిర్మించిన ప్రాజెక్టుకు ఆనుకొని సప్లయర్స్ భూమి సుమారు 20 ఎకరాలు రైతుల నుండి భూ సేకరణ చేసిన భూమినే జెసిబి, బ్లేడు బండితో విజయనగరంనకు చెందిన ధనిక రైతు అప్పన్న రాజు ఎటోరో సిటీ మెంబర్ యాజమాన్యం కలిసి ఆ భూమిని చదును చేసి ఎడమ కాలువ కప్పి వెంచర్ వేస్తున్నారని, ఈ తతంగం గత పది రోజుల నుండి కబ్జా చేస్తున్నారని, ఆక్రమణ పనులు నిలిపివేయకపోతే 10 గ్రామాలకు చెందిన మెట్టు పల్లపు భూములు బీడు భూములుగా మారే పరిస్థితి ఉందని,తక్షణమే ఆ పనులు ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని కబ్జాదారులపై తగు చర్యలు చేపట్టాలని పోరాట కమిటీ సభ్యులు రొంపిల్లి సచివాలయ కార్యదర్శి కు వినతి పత్రం అందజేసి కోరారు. ఈ కార్యక్రమంలో గుర్ల గెడ్డ ప్రాజెక్టు పోరాట కమిటీ కార్యదర్శి రాకోటి రాములు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర జాతీయ నాయకులు గంద్రే లక్ష్మణరావు, గంద్రేటి అప్పలనాయుడు, కమిటీ సభ్యులు పుర్మానఅప్పలనాయుడు చెరకాన రామునాయుడు తదితరులు పాల్గొన్నారు

**గురుకుల పాఠశాల పిక్నిక్ కు ముఖ్య అతిధిగా హాజరయినా..**

**ఎస్టి కమిషన్ మెంబర్ కిల్లో సాయిరాం**



అక్షర విజేత అరకులోయ.
అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం ఎండపల్లి వలసలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో శుక్రవారం జరిగిన పిక్నిక్ సందడిలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం, పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎన్ నాగరత్నం, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినిలు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కిల్లో సాయిరాం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో గురుకుల పాఠశాలలు ఎంతో ఆదర్శవంతమైన వని గురుకుల పాఠశాలల్లో చదివిన వాళ్లు చాలా మంచి ఉన్నత స్థానాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని కొనియాడారు గురుకుల విద్యార్థులు ఎప్పుడు సమాజంలో అందరికి ఆదర్శంగా ఉండాలని వివరించారు సమాజంలో విద్యతోపాటు సామాజిక కోణం కూడా ఉండాలని అలాంటి విద్యార్థులు జీవితంలో ఆదర్శంగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ లక్ష్మీనారాయణ,క్లస్టర్ ఇంచార్జ్ మోహన్, లక్కోయ్ ప్రణీత్, కమల్, పాల్గొన్నారు.

# చంద్రబాబు సమర్థత... నాయకత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం : ప్రత్తిపాటి

**- శ్రేణులు ప్రజల తలలో నాలుకగా వ్యవహరిస్తే పార్టీకి తిరుగుండదు.- మూడు పార్టీల ఐక్యత.. పనితీరు.. ప్రజలతో వ్యవహరించే తీరే ఎన్నికల్ని ప్రభావితం చేస్తుంది.**

**- టీడీపీ మండల అధ్యక్షులు..పార్టీ ప్రధాన కార్యదర్శుల శిక్షణా శిబిరంలో మాజీమంత్రి ప్రత్తిపాటి**

చిలకలూరిపేట అక్షర విజేత

జగన్ మిగిల్చిన అప్పులభారం.. ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ ప్రజల సంతోషమే లక్ష్యంగా వారికిచ్చిన హామీల అమల్లో చంద్రబాబు దేశానికే మార్గదర్శిగా నిలిచారని, తల్లికి వందనం, స్త్రీశక్తి (ఉచిత బస్సు పథకం), దీపం-2.0 పథకాలతో మహిళల మనసులు చూరగొన్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

శుక్రవారం ఆయన మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మండల అధ్యక్షులు, పార్టీ ప్రధాన కార్యదర్శుల శిక్షణ శిబిరంలో సూపర్-6పై పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బృందాలవారీగా 3 గంటలపాటు పార్టీ క్యాడర్ కు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు.

నిరంతర శ్రామికుడు, వయసును సైతం లెక్కచేయకుండా రాష్ట్ర ప్రగతి కోసం శ్రమిస్తున్న చంద్రబాబు ఆలోచనల్ని, ఆచరణాత్మక విధానాల్ని నిత్యం ప్రజల్లోకి తీసుకెళ్లడం పార్టీ శ్రేణుల నిత్యకృత్యంగా మారాలని ప్రత్తిపాటి సూచించారు. పథకాల అమలుతో పాటు..18 నెలల్లో రాష్ట్రానికి రూ.23లక్షల కోట్ల పెట్టుబడులు రావడం సామాన్య విషయం కాదని, ఈ ఘనతలు




చంద్రబాబు విజన్ వల్లే సాధ్యమయ్యాయనే నిజాన్ని ప్రజలు గ్రహించేలా, వారికి అర్థమయ్యేలా గ్రామ, మండలస్థాయి నాయకులు, బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్ ఛార్జ్ లు తెలియపరచాలన్నారు. పార్టీ నాయకత్వం తయారు చేసిన క్లస్టర్ వ్యవస్థ.. తమకే కేటాయించిన ప్రతి ఇంటితో నిత్యం సత్సంబంధాలు కలిగి, ప్రతి కుటుంబం లోని వారికి తలలో నాలుకలా వ్యవహరించాలని, అప్పుడు ఏ పరిస్థితుల్లోనైనా, ఏ ఎన్నికల్లోనైనా పార్టీకి తిరుగుండదని ప్రత్తిపాటి సూచించారు.



సూపర్ -6లో మిగిలిన ఒకటీ రెండు హామీల్ని కూడా ప్రభుత్వం అతిత్వరలోనే అమలు చేస్తుందని, అమలు కాని వాటిపై దుష్ప్రచారం చేసే వైసీపీ నేతలు, కార్యకర్తల నోళ్లు మూతపడేలా శ్రేణులు 18 నెలల్లో సాధించిన విజయాలు.. ప్రజల సంతృప్తి స్థాయితో సమాధానం చెప్పాలన్నారు.

మూడు పార్టీల శ్రేణుల ఐక్యత..పనితీరే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయావకాశాల్ని ప్రభావితం చేస్తుంది

సూపర్ -6 పథకాల అమలుతో ప్రజల్లో ఏర్పడిన మంచి అభిప్రాయం.. టీడీపీతో పాటు.. జనసేన, బీజేపీలపై కూడా ప్రజల్లో సానుకూలత పెంచిందన్నారు. చంద్రబాబు అనుభవం, ఆలోచనాతీరు తమకు, రాష్ట్రానికి మేలు చేస్తుందన్న ప్రజల నమ్మకాన్ని సూపర్-6 పథకాలు.. లక్షలకోట్ల పెట్టుబడులు రాక నిజం చేశాయన్నారు. మన నాయకుడి నాయకత్వ పటిమ, యువనేత లోకేశ్ సమర్థతతో పార్టీపై, ప్రభుత్వంపై ప్రజల్లో గట్టి నమ్మకం, విశ్వాసం ఏర్పడ్డాయన్న ప్రత్తిపాటి.. మిత్ర పక్షాలైన జనసేన, బీజేపీ శ్రేణులతో కలిసి ముందుకు సాగడం మనకు, రాష్ట్రానికి ఎంతో కీలకమన్నారు. ప్రజల్లో మన పనితీరు...ప్రవర్తన.. మాటతీరు మనపార్టీ ఓటు బ్యాంకు పెంచడంతో పాటు.. వైసీపీ సానుభూతిపరులు టీడీపీవైపు మొగ్గేలా ఉండాలని, చేపట్టి ప్రతి పని.. ప్రతి ఆలోచనలో ఇదే ప్రధానాంశంగా ఉండేలా పార్టీ శ్రేణులు వ్యవహరించాలన్నారు. మూడుపార్టీల శ్రేణుల ఐక్యత.. పనితీరును బట్టే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు మనకు అందించే విజయావకాశాలను ప్రభావితం చేస్తుందనే నిజాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

## ప్రభుత్వ పనితీరు.. పథకాలపై స్వయం సంఘాల మహిళల ప్రచారం.. ప్రజల్లో నాటుకుపోతుంది : ప్రత్తిపాటి

**- డ్వాక్రా, మెప్మా, ఇతర మహిళా సమాఖ్యలు ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టాలి**

**- యడ్లపాడు మండలపరిధిలోని 291 పొదుపుసంఘాల సభ్యులకు రూ.23.12,84,000ల రుణాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**- యడ్లపాడు టీటీడీ కల్యాణమండపంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) నిర్వహించిన మాజీమంత్రి**

చిలకలూరిపేట అక్షర విజేత

18 నెలల కూటమిప్రభుత్వ సుపరిపాలన, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వ సమర్థత, సంక్షేమ పథకాల అమలుపై మహిళా సమాఖ్యల సభ్యులు, ప్రభుత్వ అనుబంధ విభాగాలైన మహిళా విభాగాలు విస్తృత ప్రచారం చేపట్టాలని, ఎప్పుడూ ప్రజల్లో ఉండే మహిళా సభ్యులు ప్రజల్లో అవగాహన పెంచడం వల్ల ప్రభుత్వం తమకోసం ఎంత కష్టపడుతోందో ప్రజలకు అర్థమవుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.శుక్రవారం సాయంత్రం ఆయన యడ్లపాడు మండల కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. అనంతరం మండల పరిధిలోని పొదుపు సంఘాల్లోని సభ్యులకు బ్యాంకు లోన్లు, ఉన్నతి, సీఐఎఫ్, పీఎంఈజీపీ, స్వయం సిద్ధ, ఈజీ మార్ట్ లకు సంబంధించిన రుణాలను పంపిణీ చేసి, అంగన్ వాడీ సిబ్బందికి 260 స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. యడ్లపాడు డీఆర్ డీఏ %-% వెలుగు (సెర్ప్) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 291 పొదుపు సంఘాల్లోని 1614 మంది సభ్యులకు రూ.23,12,84,000లు చెక్కుల్ని ప్రత్తిపాటి స్వయంగా పంపిణీ చేశారు. అనంతరం ప్రజలు, పొదుపు సమాఖ్యల సిబ్బంది, అంగన్ వాడీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు.దేశంలో పొదుపుసంఘాల ఏర్పాటుకు ఆద్యుడు..మహిళల శక్తియుక్తుల్ని సమాజ, రాష్ట్ర పురోగతికి వినియోగించాలన్న ఆలోచన చేసిన నాయకుడు చంద్రబాబునాయుడని, డ్వాక్రా సంఘాల సృష్టితో తెలుగు మహిళల సమర్థతను ప్రపంచానికి చాటిచెప్పాడని ప్రత్తిపాటి తెలిపారు. పొదుపు సమాఖ్యల మహిళలు విడిగా ఎవరికి వారు రుణాలు తీసుకోవాలంటే ఎన్నోసమస్యలుంటాయని, సభ్యులే ఒకరిపై ఒకరు నమ్మకంతో సమిష్టి సంఘంగా ఏర్పడి రుణాలు పొందుతూ.. తిరిగి చెల్లిస్తూ తమ ఆర్థిక స్వాతంత్ర్యా న్ని, పరపతిని, గుర్తింపును కాపాడుకోవాలన్నారు. గతప్రభుత్వం డ్వాక్రా మహిళల పొదుపు సొమ్మును కూడా తమ స్వప్రయోజనాలకు వాడుకొని సంఘాలను నిర్వీర్యం చేసిందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం.. అసమర్థత వల్ల డ్వాక్రా, అంగన్ వాడీ వ్యవస్థలు నీరుగారిపోయాయని, స్వయం సహాయక సంఘాల మహిళలు అన్నివిధాల నష్టపోయారన్నారు. తల్లికి వందనం పథకం రాని వారికి ప్రభుత్వం కచ్చితంగా న్యాయం చేస్తుందని పార్టీలకు అతీతంగా ప్రతి తల్లికి చంద్రబాబు ఆర్థిక సాయం చేస్తున్నారన్నారు. దీపం - 2.0 పథకం కింద మహిళలకు లభించే ఆర్థిక ప్రయోజనం అందజేతను కూడా ప్రభుత్వం త్వరలో మార్చనుందన్నారు. ఉచిత బస్సు పథకం మహిళలకు ఎంతగానో నచ్చిందని, ఎన్నికల ముందు జిల్లా వరకే పరిమితమని చెప్పినా కూడా, మహిళల సంతోషం కోసం రాష్ట్రమంతా అమలు చేయడం జరిగిందన్నారు. మహిళలు బయటకొచ్చిన దగ్గరనుంచి ఎక్కడ రూపాయి ఖర్చు లేకుండా తమ పనులు చక్కబెట్టుకునే సువర్ణావకాశాన్ని చంద్రబాబు అందించారన్నారు.

సూపర్-6 సహా, ఇతర పథకాలు. ప్రభుత్వ పనితీరు..వివిధ వర్గాలకు అందిస్తున్నరాయితీలు, ప్రోత్సాహకాలపై పొదుపు సంఘాల సభ్యులు ఇంటింటి ప్రచారం చేయాలని, వారు చెప్పే మాటలు ప్రజల్లో నాటుకుపోతాయని ప్రత్తి పాటి తెలిపారు.

**గతంలో దోచుకున్నవారిని నమ్మి మరలా మోసపోవద్దు..**

గతంలో ఇక్కడినుంచి ప్రాతినిధ్యం వహించిన వారు నియోజకవర్గాన్ని దోచుకొని ప్రజల్ని వదిలేసి, చివరకు తమ గుర్తింపుకోసం గుంటూరు వెళ్లారని, మరలా ఇప్పుడు ప్రజల ముందుకొచ్చి అబద్ధాలు చెబుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. అలాంటి వారిని నమ్మి మరలా మోసపోవద్దని ప్రత్తిపాటి సూచించారు. యడ్లపాడు మండలం కేంద్రం నుంచి చిలకలూరిపేట సహా.. అన్ని ప్రధాన గ్రామాలు, మండల కేంద్రాలకు కూటమిప్రభుత్వం వచ్చాకే రోడ్ల సౌకర్యం ఏర్పాటు చేసిందన్నారు. పొదుపు సంఘాల మహిళలకు అర్థమయ్యేలా స్వయం సహాయక పథకాలపై వారికి అవగాహన కల్పించాలని, అలా చేయడంలో పైస్థాయి సిబ్బంది, అధికారులు విఫలమవుతున్నారని ప్రత్తిపాటి అసహనం వ్యక్తం చేశారు.

అప్పుల చెల్లిస్తూనే. అభివృద్ధి, సంక్షేమ పాలన చంద్రబాబుకు తప్ప మరెవరికీ సాధ్యం కాదు.

పనిచేసే ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకుడు ఉండబట్టే ఒకవైపు గత ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూనే పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, అది చంద్రబాబు తప్ప మరెవరికీ సాధ్యం కాదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. చంద్రబాబు, లోకేశ్ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా తమ ఆలోచనలు అమలుచేస్తున్నారన్నారు. మోదీ సహకారంతోనే ఏపీ ప్రభుత్వం ప్రజలకు పథకాలతో పాటు.. అభివృద్ధిని కూడా సమాంతరంగా కొనసాగిస్తోందన్నారు.

ప్రజల అర్జీలను నిర్లక్ష్యం చేస్తే సహించను.

కార్యక్రమంలో భాగంగా తొలుత యడ్లపాడు మండల ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ప్రత్తిపాటి.. వారు అందించే



సమస్యల విజ్ఞప్తులను అధికారులు చిత్తశుద్ధితో పరిష్కరించాలన్నారు. ఒకసారి నా దృష్టికి వచ్చిన సమస్య పరిష్కారం కాకుంటే, దానికి యంత్రాంగమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఈ సందర్భంగా ప్రత్తిపాటి హెచ్చరించారు. ప్రతి అర్జీదారుని వివరాలు తమ కార్యాలయం వద్ద ఉంటాయని, వారితో సిబ్బంది సంప్రదించి, సమస్యల పరిష్కార పురోగతిని తెలుసుకుంటారని ప్రత్తిపాటి పేర్కొన్నారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబా, టీడీపీ నాయకులు మద్దూరి వీరారెడ్డి, ముద్దన నాగేశ్వరరావు, కందిమళ్ళ రఘురామరావు, పోపూరి రాఘవయ్య, పోపూరి రత్తయ్య, మద్దూరి శ్రీనివాసరెడ్డి, పోపూరి వెంకయ్య, ఆదయ్య, ఏపీడి రాజా ప్రతాప్, ఎమ్మార్వో విజయశ్రీ, హేమలత, ఏ పి ఎం నరేంద్ర, జరుగుల అంజేశ్వరరావు, గోనుగుంట్ల సీతారామయ్య, అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.







**వ్యాసరచన పోటీలలో మొదటి మూడు స్థానాల్లో నిలచిన విద్యార్థులకు, పోలీస్ సిబ్బందికి బహుమతులు అందించిన పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్**



పల్నాడు జిల్లా అక్షర విజేత

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం -2025 సందర్భంగా పల్నాడు జిల్లా వ్యాప్తంగా పోలీస్ సిబ్బందికి, పలు విద్యా సంస్థలు విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహణ.

( డిసెంబర్12.2025) జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పోలీస్ శాఖకు మరియు పోలీస్ శాఖేతర విద్యార్థిని - విద్యార్థులకు 06 మందికి బహుమతులు అందించడం జరిగినది.

వ్యాస రచన పోటీలు నిర్వహించిన రెండు విభాగాలు :-

-1)లైంగిక వేధింపుల నుండి మహిళలను మరియు చిన్నారులను రక్షించడంలో విద్యార్థుల పాత్ర

- 2) నేటి పోలీసింగ్లో సాంకేతిక పరిజ్ఞానం పాత్ర

పై రెండు విభాగాలలో ఒక్కో విభాగానికి పోలీస్ సిబ్బందిని, ఆయా విద్యా సంస్థల విద్యార్థులను 06 మందిని విజేతలుగా ఎంపిక చేయడం జరిగినది.

వివిధ పాఠశాలలు కళాశాలల నుండి బహుమతులు పొందిన విద్యార్థులు.

వ్యాస రచన

- 1) సి హెచ్. నవ్య శ్రీ , హెూలీ ఫ్యామిలీ స్కూల్, సత్తెనపల్లి.
- 2) ఏ. రవల్లిక,శ్రీ తిలక్ మున్సిపల్ హై స్కూల్,నరసరావు పేట.
-3)%జీ%.వైష్ణవి,శ్రీ రాఘవేంద్ర బాల కుటీర్, సత్తెనపల్లి.

బహుమతులు పొందిన పోలీసు సిబ్బంది వివరాలు.

వ్యాస రచన

- 1) బి.ఆనంద్, ఏఆర్ పిసి 05, డి ఎ ఆర్
- 2) బి. సరోజ్ కుమార్, పి సి 8366, ఏఎన్ఎస్.
- 3) ఎం .అనిల్,
- పి సి 6555, ఏ ఎన్ ఎస్

బహుమతులు పొందిన పోలీసు సిబ్బంది పిల్లలు.

- ప్రతి కేటగిరీలో ప్రథమ బహుమతి పొందిన వారికి రూ.5,000/-, ద్వితీయ బహుమతి పొందినవారికి రూ.3,000/-, తృతీయ బహుమతి పొందిన వారికి రూ.2,000/- నగదును అందించడం జరిగింది.

విజేతలకు ప్రశంసా పత్రాలు మరియు నగదు బహుమతులు అందించి, భవిష్యత్తులో ఇంకా ఎన్నో పోటీ పరీక్షల్లో పాల్గొని మరిన్ని బహుమతులు అందుకోవాలని తెలిపి, అందరికీ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ .

ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పి ఏఆర్ సత్తిరాజు ఏ ఆర్ డి.ఎస్.పిమహాత్మా గాంధీ రెడ్డి , వెల్ఫేర్ ఆర్ ఐ ఎల్ గోపీనాథ్ పాల్గొన్నారు.